క్లుప్తంగా

రచ్చబండల నిర్మాణానికి శ్రీకారం



సీతారామపురం: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీపీ నిధులతో రచ్చబండల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి తెలిపారు. బసినేనిపల్లి మెయిన్‌రోడ్డు సెంటర్‌లో రచ్చబండ నిర్మాణానికి సోమవారం ఆమె భూమిపూజ చేశారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు కలివెల సతీష్, అభిలాష్, అహ్మద్, ప్రవీణ్, ఖాజా పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



అనుమసముద్రంపేట: అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని అనుమసముద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఎస్సై సైదులు ప్రారంభించారు. ఎస్సీకాలనీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



కలిగిరి: అంబేడ్కర్ జయంతి సందర్భంగా కృష్టారెడ్డిపాళెంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కలిగిరి సీఐ పీ వెంకట నారాయణ సోమవారం ఆవిష్కరించారు. అంబేడ్కర్ విగ్రహానికి రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కలిగిరిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

వరికుంటపాడు: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వేణుగోపాల్‌రావు, ఏపీఓ ఆజాంఖాన్ సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది తప్పక హాజరుకావాలని కోరారు.

బాలుడి మృతికి నివాళి



దుత్తలూరు: దుత్తలూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుమారుడు చేతన్‌రెడ్డి ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోమవారం హుటాహుటిన బెంగళూరు నుంచి దుత్తలూరుకు వచ్చి బాలుడి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అన్నంరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కాగా పలు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బాలుడి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

విద్యతో ఉన్నత శిఖరాలు



కలిగిరి: విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. స్థానిక పవిత్ర ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో 17వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పవిత్ర విద్యాసంస్థల చైర్మన్ యెండ్లూరి వెంకటేష్, ఎమ్మెల్యే కాకర్ల సతీమణి ప్రవీణ, జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, ఎంపీపీ మెట్టుకూరు శిరీషారెడ్డి, ఎస్సై ఉమాశంకర్, ప్రిన్సిపల్ మాదాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడి మృతి

సంగం: ఆత్మకూరు నుంచి నెల్లూరుకు సోమవారం ఆర్టీసీలో బస్సులో బయలుదేరిన ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. వివరాలు..అనంతసాగరం మండలం రేవూరుకు చెందిన వెంకటేశ్వర్లు, బుజ్జి దంపతుల కుమారుడు ప్రశాంత్(32) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం ఆత్మకూరు వైద్యశాలకు వచ్చాడు. అక్కడి వైద్యుల సూచనలతో మెరుగైన వైద్యం కోసం ఆర్టీసీ బస్సులో ఆత్మకూరు నుంచి నెల్లూరుకు బయలుదేరాడు. బస్సు సంగం వద్దకు వచ్చేసరికి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. సహచర ప్రయాణికులు సంగంలోని పీహెచ్‌సీకి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయం

కావలి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, పరుసు మాల్యాద్రి, గుడ్లూరు మాల్యాద్రి, వేగూరి చిన్న పుల్లయ్య, కుందుర్తి కామయ్య, తదితరులు పాల్గొన్నారు. గౌరవరంలోని అంబేడ్కర్ విగ్రహానికి కావలి రూరల్ బీజేపీ అధ్యక్షుడు జరుగుమల్లి జయకుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

రక్తదానం

పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు రక్తదానం చేశారు. పార్టీ నాయకులు మండలి కృష్ణారావు, నందనవనం సీతాలక్ష్మి, పేరం వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ ఎగ్జిక్యూటివ్ కలికి శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

కావలి బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో అధ్యక్షుడు కాటా సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మిట్టసల జయప్రకాష్, ఉపాధ్యక్షుడు సీహెచ్ సునీల్‌బాబు, న్యాయవాదులు వై వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, హజరత్‌రెడ్డి, మంగళగిరి బాబు, ఐ సాయిప్రసాద్, ఎం వేణుబాబు, నరహరి శ్రీనివాసరావు, చంద్రశేఖర్, ఎస్వీ రాజేంద్రప్రసాద్, టీ మల్లికార్జునరావు, ఎస్ వెంకటేశ్వర్లు, కే బాలాజీ, కొండయ్య, తుమ్మల రామిరెడ్డి ,శంకర్‌రావు, వీ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: అల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ యువజన సంఘం, దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి పంచారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

ఉదయగిరి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఉదయగిరిలోని అంబేడ్కర్ భవన్ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెంచురామయ్య అతిథి గృహంలో మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎంజీఆర్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అకడమిక్ ఇన్‌చార్జి కిషన్‌తేజ, అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అధికారి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బీ జాషువా, బాలగురవయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ సేవా సమితి రాష్ట్రాధ్యక్షుడు కాకి శ్రీనివాసులు, సర్పంచ్ పీ సామ్రాజం, ఎంపీడీఓ అప్పాజీ, ఈఓ కరిముల్లా, నాయకులు జీ ఓబుల్‌రెడ్డి, దస్తగిరిఅహ్మద్, యస్దాన్, తదితరులు పాల్గొన్నారు.



కావలి: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీతారామపురం : ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా మాలమహానాడు ఉపాధ్యక్షుడు బొగ్గవరపు రత్నం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయ్యవారిపల్లి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ చిత్రపటంతో స్థానికులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ భాస్కర్, దళిత నాయకులు జాషువా, మాజీ ఎంపీపీ అబ్రహం, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కిరణ్ పాల్గొన్నారు.

దుత్తలూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మల్లికార్జున, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యనమల నాగరాజు రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు. దుత్తలూరు బిట్-1 సచివాలయంలో సర్పంచ్ యనమల సుబ్బమ్మ, మాజీ జెడ్పీటీసీ చీదర్ల మల్లికార్జున, ఎట్టిపాళెంలో బీజేపీ మండలాధ్యక్షుడు లెక్కల వెంగళరెడ్డి నివాళులర్పించారు.

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు బంగ్లా సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత డీఎంహెచ్ఓ మాశిలామణి, సొసైటీ మాజీ అధ్యక్షుడు జూపల్లి రాజారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కే శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ మణికుమార్, వింజమూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వరికుంటపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ దిలీప్‌కుమార్‌తో కలిసి ఎస్సై రఘునాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంచిపెట్టారు.

జలదంకి: ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ జీ వెంకటరమణయ్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జలదంకి పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. హనుమకొండపాళెంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు.

కొండాపురం: గొట్టిగుండాలలోని గ్రామ సచివాలయం వద్ద ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామానుజపురంలో అంబేడ్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కొండాపురంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు.



ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో..



మర్రిపాడు: తహసీల్దార్ కార్యాలయంలో..



చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో..



వరికుంటపాడులో కేక్ కట్‌చేస్తున్న ఎస్సై

అంబేడ్కర్ చిరస్మరణీయుడు

ఆత్మకూరు: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిరస్మరణీయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణాధ్యక్షుడు నాగలపాటి ప్రతాప్‌రెడ్డి, కూనం సుధాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, లీగల్ కన్వీనర్ నందా ఓబులేసు, మున్సిపల్ కౌన్సిలర్ కామాక్షయ్యనాయుడు, పంచాయతీరాజ్ విభాగ్ కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కమిషనర్ సీ గంగాప్రసాద్, చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే ఆర్డీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆత్మకూరు(చేజర్ల): మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈఓపీఆర్డీ రామయ్య వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్రరెడ్డి, ప్రకాష్, రాఘవులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: కరటంపాడులో అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ రేవతి, న్యాయవాది నందా ఓబులేసు, సోమశిల ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనుంజయ, ప్రభావతి, స్థానిక నాయకులు దావా పెంచలరావు, ఉదయ్, యేసిపోగు బాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. బీజేపీ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, పట్టణాధ్యక్షుడు సున్నా సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరంలోని కే రాజునగర్‌కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి స్థానికుడు తానికొండ వెంకట రామవరప్రసాద్ ఆధ్వర్యంలో నివాళులర్పించి కేక్ కట్ చేశారు. లైబ్రేరియన్ నారాయణ, వైస్‌ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మొహిద్దీన్, ఆర్‌ఎంపీ సుబ్బరాయుడు, అంబేడ్కర్ యూత్ పాల్గొన్నారు.

మర్రిపాడు: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు అనిల్‌కుమార్‌యాదవ్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చుంచులూరులో గ్రామస్తులు కేక్ కట్ చేశారు.

సంగం: సంగంలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్సై రాజేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. మండల తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ సోమ్లనాయక్ నివాళులర్పించారు.



కావలి: రక్తదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కావలి: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



అల్లూరులో కేక్ కట్ చేస్తున్న అంబేడ్కర్ యువజన, దళిత సంఘాల నాయకులు



వింజమూరులో నివాళులర్పిస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



జలదంకి: ఎంపీడీఓ కార్యాలయంలో ..



కొండాపురం మండలం గొట్టిగుండాలలో..



ఉదయగిరిలో అంబేడ్కర్ భవనంలో..



ఆత్మకూరురూరల్: కరటంపాడులో...



సీతారామపురం: ఎంపీడీఓ కార్యాలయంలో..



దుత్తలూరు బిట్-1సచివాలయంలో..



సంగం: నివాళులర్పిస్తున్న ఎస్సై రాజేష్



సోమశిల: అనంతసాగరంలో..

చెత్తకుప్పలో ఎన్నికల సామగ్రి దర్శనం

ఆత్మకూరు: దేశంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సామగ్రిని కౌంటింగ్ అనంతరం స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచడం ఎన్నికల కమిషన్ నిబంధన. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీల్డ్‌కవర్లు, ఏజెంట్ స్లిప్‌లు, ఓటేసే స్వస్తిక్ మార్క్ స్టాంపుతో పాటు ఓ అధికారికి చెందిన స్టాంపు ఆత్మకూరులోని ఎల్‌ఆర్‌పల్లిలో ఆర్టీసీ డిపోకు వెళ్లే రోడ్డు పక్కన చెత్తలో సోమవారం దర్శనమిచ్చాయి. వాటిని గమనించిన పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆత్మకూరు ఆర్డీఓ బీ పావనిని సంప్రదించగా ఈ విషయమై తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రోడ్డు పక్కన పడేసిన వాటిని పోలింగ్ ఏజెంట్ స్లిప్‌లుగా గుర్తించామని, వాటిని అక్కడి నుంచి తరలించి భద్రపరిచామని, పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని తెలిపారు. కాగా 2019 ఎన్నికల సమయంలో మాక్‌పోలింగ్ స్లిప్‌లను ఓ కళాశాల ఆవరణలో నిర్లక్ష్యంగా పడేయడం ఎన్నికల కమిషన్ దృష్టికి రావడంతో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఆనాటి ఆర్డీఓ, మరో ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేశారు. ప్రస్తుతం దొరికిన సీల్డ్ కవర్లు, స్టాంపులు విషయమై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో వేచి చూడాల్సిందే.



చెత్తలో సీల్డు కవర్లు, ఏజెంట్ స్లిప్పులు

అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం

ఉదయగిరి: స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను ఉదయగిరి అటవీశాఖ అధికారి కుమార్‌రాజా సోమవారం ప్రారంభించారు. ఇన్‌చార్జి అగ్నిమాపక అధికారి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.

ఆత్మకూరు: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో ఇన్‌చార్జి అగ్నిమాపక అధికారి కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఅగ్నిమాపక వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ బస్టాండ్ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఎస్‌కే నజీర్, ఫైర్‌మెన్లు ఎస్ ప్రభాకర్, టీ రమేష్, ఇమ్మానుయేల్, ఏ నరసయ్య, సుధాకర్‌రావు, రాజేంద్ర, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: కరపత్రాలను పంచుతున్న అగ్నిమాపక సిబ్బంది

వైభవంగా చెన్నకేశవస్వామి రథోత్సవం

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులో చెన్నకేశవస్వామి రథోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణోత్సవాన్ని జరుపుకొన్న దేవదేవేరులను రథంపై కొలువుదీర్చి రథోత్సవం జరిపారు. ఉదయం 11 గంటలకు యర్రబల్లిపాళెం నుంచి ప్రారంభమైన రథోత్సవం మధ్యాహ్నం 2 గంటలకు పాతబస్టాండ్ వద్దకు చేరుకుంది. ప్రచండ ఎండను సైతం లెక్కచేయకుండా స్వామి వారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. కలిగిరి సీఐ వెంకటనారాయణ, వింజమూరు ఎస్సై వీరప్రతాప్ అధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేత్రపర్వంగా కల్యాణోత్సవం

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కల్యాణ మహోత్సవాన్ని తరతరాలుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న మండపంలో సోమవారం వేకువన నేత్రపర్వంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి 12గంటల సమయంలో చెన్నకేశవస్వామి ఆలయంలో దేవదేవేరుల ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై కొలువుదీర్చి ఊరేగింపుగా పోలీసు స్టేషన్ సమీపంలోని మండపం వద్దకు తీసుకొచ్చి కొలువుదీర్చారు. అనంతరం భక్తుల కోలాహలం నడుమ వేదపండితులు సంప్రదాయబద్ధంగా కల్యాణాన్ని నిర్వహించారు. గణపం వంశీయులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.



అంబేడ్కర్‌నగర్ కాలనీ బోర్డు ఆవిష్కరణ

సీతారామపురం : అంబేడ్కర్ జయంతి సందర్భంగా నారాయణప్పపేట ఎస్సీ కాలనీకి అంబేడ్కర్‌నగర్‌గా నామకరణం చేశారు. అందుకు సంబంధించిన బోర్డును సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యకుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బొగ్గవరపు రత్నం, మండల మాల మహానాడు సీనియర్ నాయకుడు మల్లాపురం చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కిరణ్ పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు

సోమశిల: అనంతసాగరం మండలం లింగంగుంట సమీపంలో సోమవారం ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..మంచాలపల్లి నుంచి ఆత్మకూరుకు బయలుదేరిన కారు లింగంగుంట సమీపంలో ఎదురుగా ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని మహిళా ప్రయాణికురాలి చేతికి స్వల్ప గాయాలయ్యాయి. రెండు వాహనాల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. కాగా ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదని ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు.

బంగారం చోరీపై ఫిర్యాదు

ఉదయగిరి: తన ఇంట్లోని బీరువాలోని 8 సవర్ల బంగారం చోరీకి గురైందని ఉదయగిరిలోని మంగలికట్ట కాలనీకి చెందిన ఎస్కే అబీబున్నీసా సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుర్తుతెలియని వ్యక్తులు తాళం తెరిచి అపహరించుకెళ్లారని పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

శ్మశానానికి దారి సౌకర్యం కల్పించాలని వినతి

జలదంకి: జలదంకి పెద్ద చెరువు వద్ద ఉన్న హిందూ శ్మశానవాటికకు దారి సౌకర్యం కల్పించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఈ మేరకు జలదంకి పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరోవార్డు సభ్యురాలు సురే వెంకటపద్మావతి మాట్లాడుతూ ప్రస్తుతం హైవే నిర్మాణ పనులతో శ్మశానవాటికకు దారి లేకుండా పోతుందన్నారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బోరును తొలగించాల్సి వస్తుందన్నారు. శ్మశాన వాటికకు దారిని చూపడంతో పాటు నూతనంగా బోరు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు సురే వెంకటశేషారెడ్డి, రామాల రమేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నేత్రపర్వంగా సంగమేశ్వరుని కల్యాణం



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



మాంగల్యాన్ని చూపుతున్న వేదపండితుడు

సంగం: స్థానిక కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కల్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. కామాక్షితాయి, సంగమేశ్వరస్వామి ఉత్సవమూర్తులను వేదపండితులు విశేషంగా అలంకరించి కల్యాణ వేదికపై కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. ఉభయకర్తలుగా తరుణవాయి గ్రామస్తులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ గునుపూడి గిరి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కనులపండువగా సీతారాముల రథోత్సవం

ఆత్మకూరు: పట్టణంలోని ఆర్యవైశ్యుల కోదండ రామాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం రథోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. తూర్పు, పడమర వీధుల్లో రథోత్సవం సాగింది. ఉభయకర్తలుగా సోమిశెట్టి పెంచల నరసింహులు కుటుంబీకులు వ్యవహరించారు.

కలిగిరి: మండలంలోని కమ్మవారిపాళెంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సీతారాముల రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.



ఆత్మకూరు: కోదండరామస్వామి రథోత్సవం

చంద్రబాబుకు రాజధాని పిచ్చి పట్టుకుంది

- కాంగ్రెస్ నేత ఎన్.తులసిరెడ్డి విమర్శ

దుత్తలూరు: సీఎం చంద్రబాబుకు రాజధాని అమరావతి పిచ్చి పట్టుకుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా సెల్ చైర్మన్ ఎన్‌తులసిరెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన దుత్తలూరులో విలేకరులతో మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి మళ్లీ ప్రధాని మోదీ చేత శంకుస్థాపన చేయించాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాజధాని కోసం ఇప్పటికే సేకరించిన భూములు కాకుండా అదనంగా 40వేల ఎకరాలకు పైగా సేకరించాలనుకోవడం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేయడమేనని తెలిపారు. చంద్రబాబు అమరావతినే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల సమస్యలు కూడా పట్టించుకోవాలని హితవుపలికారు. ఎన్నికల్లో సూపర్‌సిక్స్ హామీలిచ్చి... అధికారంలోకి వచ్చాక వాటిని మరిచి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మహిళలకు ఒక్క సిలిండరు ఉచితంగా ఇచ్చి ఒక్కో గ్యాస్ బండపై రూ.50 పెంచారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేసే పరిస్థితే లేదన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం... ప్రస్తుతం ప్రజలపై సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,480 కోట్లు అదనపు భారం మోపిందని విమర్శించారు. తిరుమలలో గోవుల మృతిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టి నిజాలు నిగ్గుతేల్చాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.